SAMAYAM
epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 | సంచిక : 219 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5


## దాల్మియా సిమెంట్స్ ఆస్తులు జప్తు..!


- వాటిలో రూ.793 కోట్ల విలువైన 407 హెక్టార్ల సున్నపురాయి గనులు
- జగన్ అక్రమాస్తుల కేసులో స్వాధీనం చేసుకున్న ఈడీ

**సమయం న్యూస్, హైదరాబాద్:** జగన్ అక్రమాస్తుల కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు దాల్మియా సిమెంట్స్ ఆస్తులు జప్తు చేసినట్లు తెలుస్తోంది. మొత్తం రూ.793 కోట్ల విలువైన 407.05 హెక్టార్ల సున్నపురాయి గనులతోపాటు మరికొన్ని ఆస్తులను కూడా గత నెలలోనే జప్తు చేసినట్లు సమాచారం. జగన్ అక్రమాస్తుల కేసు దర్యాప్తులో భాగంగా నిధుల మళ్లింపునకు సంబంధించి దాల్మియా సిమెంట్స్‌పై ఈడీ 2013లోనే అభియోగపత్రాలు దాఖలు చేసింది. వాటిని

తరువాయి 2లో





## పురావస్తు నిర్మాణాల జోలికెళ్లం

- మెట్రో పనులపై హైకోర్టుకు నివేదించిన ప్రభుత్వం

**సమయం న్యూస్, హైదరాబాద్:** హైదరాబాద్ ఎంజీబీఎస్ నుంచి శంషాబాద్ వరకు చేపట్టిన మెట్రో విస్తరణ పనుల్లో భాగంగా పురావస్తు కట్టడాలుగా ప్రకటించిన నిర్మాణాల జోలికెళ్లబోమంటూ ప్రభుత్వం గురువారం హైకోర్టుకు హామీ ఇచ్చింది. మెట్రో విస్తరణ పనులపై పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేస్తామని పేర్కొంది. ఎంజీబీఎస్ నుంచి శంషాబాద్ వరకు నాలుగో కారిడార్ నిర్మాణంలో భాగంగా మెట్రో రెండో దశ విస్తరణ పనులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలంటూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ (ఏపీడబ్ల్యూఎఫ్) అధ్యక్షుడు

తరువాయి 2లో

## ఫ్యూచర్ సిటీకి మారుబెనీ

- 600 ఎకరాల్లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేయనున్న వ్యాపార దిగ్గజం
- ప్రారంభ పెట్టుబడి రూ.1,000 కోట్లు
- 30 వేల మందికి ఉద్యోగావకాశాలు
- టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో సంతకం
- జైకాతో ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ
- మెట్రోకు రూ.11,693 కోట్లు రుణం అందించాలని ప్రతిపాదన

2లో




## రాష్ట్రపతిని సుప్రీంకోర్టు ఆదేశించజాలదు

- ప్రజాస్వామ్య శక్తులపై అణు క్షిపణిని ప్రయోగించరాదు
- జడ్జీలు సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారా?
- ఏం జరుగుతోంది.. ఎటు వెళ్తున్నాం?
- జీవితంలో ఇలాంటివి చూడాల్సి వస్తుందనుకోలేదు
- ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ తీవ్ర వ్యాఖ్యలు

2లో





## పోలవరంలో నాణ్యతపై మూడో పక్షానికి బాధ్యతలు

- ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటుకు టెండర్లు
- విదేశీ నిపుణుల సిఫార్సులతో చర్యలు
- రెండు సంస్థలు ముందుకు

**సమయం న్యూస్, అమరావతి:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యత నియంత్రణ పర్యవేక్షణ బాధ్యతలను మూడో పక్షానికి అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రాజెక్టు వద్దే సదరు సంస్థ ప్రత్యేకంగా ల్యాబ్ ఏర్పాటు చేసుకొని.. విదేశీ నిపుణులు, కేంద్ర జలసంఘం, జలవనరుల అధికారులు నిర్దేశించిన మేరకు పనులను పరీక్షించి, ఫలితాలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రాజెక్టు నిర్మాణ సంస్థ మేఘా ఈ పనులను చేస్తోంది. డయాఫ్రం వాల్ పనులను బావర్ కంపెనీ చేపట్టగా, బట్రస్ డ్యాం నిర్మాణం, ఇతర పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులన్నింటికీ గుత్తేదారు కంపెనీ ప్రతినిధులే పరీక్షలు చేసి,

తరువాయి 2లో

## పుప్పాలగూడలో ఐటీ హబ్

- 450 ఎకరాల్లో ఏర్పాటు, 5 లక్షల మందికి ఉపాధి
- డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన మంత్రుల కమిటీ నిర్ణయం

**సమయం న్యూస్, హైదరాబాద్ :** ఐదు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో పుప్పాలగూడ పరిసరాల్లో మొదటిదశలో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జి హబ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. దీని ద్వారా హైదరాబాద్ ప్రగతి మరింత వేగవంతమవుతుందని పేర్కొంది. గురువారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు దుద్దిళ్ల

తరువాయి 2లో



## తితిదే సేవల్లో సానుకూల మార్పు

- నాణ్యత పెంపును నిరంతరం కొనసాగించండి
- శాసనసభ అంచనాల కమిటీ దిశానిర్దేశం

2లో



## అన్నదాతల చెంతకే అధికారులు



- కోర్టుల్లో లేని అన్నిరకాల భూ సమస్యలకు పరిష్కారం
- రైతులందరికీ ఈ సేవలు పూర్తిగా ఉచితం
- ఎసైన్డ్ భూముల్లో అర్హులుంటే హక్కుల కల్పన
- 'భూభారతి' పైలట్ ప్రాజెక్టు ప్రారంభంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

2లో

## జేఈఈ మెయిన్ ఫలితాల వెల్లడిలో అయోమయం

- తుది కీ ఇచ్చి గంట వ్యవధిలోనే తీసేసిన ఎన్‌టీఏ
- లక్షల మంది విద్యార్థులతో ఎన్‌టీఏ ఆటలు



2లో

# ఫ్యూచర్ సిటీకి మారుబెనీ

హైదరాబాద్: జపాన్ పర్యటనలో తొలి రోజునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందంతో గురువారం కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. ఆ దేశానికి చెందిన వ్యాపార దిగ్గజం 'మారుబెనీ' కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల్లో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాల్లో అగ్రగామిగా ఉంది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో 'నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్' ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఇండస్ట్రియల్ పార్క్ ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. ఫ్యూచర్ సిటీలో దశల వారీగా 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా.. ఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించవచ్చనే అంచనాలున్నాయి. మారుబెనీ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు.. నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును చేపడతారు. చర్చల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ''హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి ఇండస్ట్రియల్ పార్క్ ఇదే. దీంతో దాదాపు 30 వేల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయి. మారుబెనీకి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుంది. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుంది. అందులో ఈ సంస్థ పెట్టుబడులకు ముందుకు రావటం సంతోషంగా ఉంది. భారతదేశంతో జపాన్‌కు ఎన్నో ఏళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా.. పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారు'' అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు సీఎం ఎంచుకున్న దార్శనికతకు మారుబెనీ నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటామని తెలిపారు.

**అభివృద్ధికి నిధులు ఇవ్వండి**

రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ(జైకా)తో చర్చలు జరిపింది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జైకా ప్రతినిధులతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవం, రీజినల్ రింగ్ రోడ్ నుంచి అవుటర్ రింగ్ రోడ్‌కు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్‌ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ.24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి తెలిపారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్ల రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రోతో పాటు మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు, కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.

## పుప్పాలగూడలో ఐటీ హబ్

(మొదటిపేజీ తరువాయి)

శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎస్ శాంతికుమారి, పరిశ్రమలు, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పలు సొసైటీలకు దాదాపు 200 ఎకరాలను గతంలో ప్రభుత్వం కేటాయింపులు చేయగా.. ఇటీవల సుప్రీంకోర్టు వాటిని రద్దు చేసిందని అధికారులు తెలిపారు. ఈ భూమి పక్కనే పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు చెందిన మరో 250 ఎకరాలు ఉండటంతో ఇక్కడ ఐటీ నాలెడ్జి హబ్ అభివృద్ధి కోసం మొత్తం 450 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ''గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన చేయడంతో.. క్రమంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ రూపుదిద్దుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులోనూ హైదరాబాద్ భాగస్వామిగా ఉంది. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీతో వేగంగా వస్తున్న మార్పులనూ హైదరాబాద్ ఐటీ రంగం అందిపుచ్చుకోవాలని సంకల్పించాం'' అని మంత్రుల కమిటీ తెలిపింది.

## పురావస్తు నిర్మాణాల జోలికెళ్లం

(మొదటిపేజీ తరువాయి)

మహమ్మద్ రహీంఖాన్ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రస్తుతం చేపట్టిన విస్తరణ పనుల వల్ల పరిసర ప్రాంతాల్లోని చారిత్రక కట్టడాలపై ప్రభావం పడుతుందన్నారు. చార్మినార్, ఫలక్‌నుమా, పురానాహవేలి, మొగల్‌పురా టూంబ్స్ తదితర కట్టడాలకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు. చారిత్రక కట్టడాలపై ఎలాంటి అధ్యయనం చేయకుండా రెండో దశ విస్తరణ పనులను చేపట్టారని, వాటి రక్షణకు చర్యలు తీసుకోలేదన్నారు. విస్తరణ పనుల్లో భాగంగా కూల్చివేతలు చేపడుతున్నారని, దీనిపై సమగ్ర వివరాలతో ఈనెల 16న అఫిడవిట్ దాఖలు చేసినట్లు తెలిపారు. పిటిషన్‌పై విచారణ ముగిసేదాకా పనులను నిలిపివేయాలని కోరారు. అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ దీనిపై సమగ్ర వివరాలతో కౌంటరు దాఖలు చేయడానికి ఈనెల 22 వరకు గడువు కావాలన్నారు. తదుపరి విచారణ దాకా పురావస్తు కట్టడాలుగా ప్రకటించిన వాటిని తాకబోమని హామీ ఇచ్చారు. దీన్ని రికార్డు చేసిన ధర్మాసనం విచారణను ఈనెల 22కు వాయిదా వేసింది.

## టారిఫ్ డీల్‌పై తొందరేం లేదు.. మెలోనీతో భేటీలో ట్రంప్ స్పష్టం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలపై పలు దేశాలు అగ్రరాజ్యంతో చర్చలకు సిద్ధమవుతున్నాయి. తాజాగా ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ.. అమెరికా అధినేతతో సమావేశమయ్యారు. ఐరోపా సమాఖ్యతో పాటు ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందం అంశంపై వీరు చర్చలు జరిపారు. అయితే టారిఫ్ డీల్ విషయంలో తాను తొందర పడటం లేదని ట్రంప్ చెప్పడం గమనార్హం. ''సుంకాలపై ఒప్పందాలు నిర్దిష్ట సమయంలో జరుగుతాయి. వీటిపై మేం తొందరపడటం లేదు. ఎందుకంటే మా టారిఫ్‌లతో ఆదాయం వస్తోంది. అయితే, ఈయూ, ఇతర దేశాలతో డీల్స్ చేసుకోవడం సులువే. నూటికి నూరుశాతం ఈ ఒప్పందం జరుగుతుంది. అమెరికా వినియోగదారులు కావాలని చాలా దేశాలు కోరుకుంటున్నాయి'' అని ట్రంప్ ఇటలీ ప్రధానితో అన్నారు.

## అన్నదాతల చెంతకే అధికారులు

హైదరాబాద్: గ్రామాల్లోని రైతుల చెంతకే రెవెన్యూ అధికారులు వచ్చారని, కోర్టుల్లో లేని అన్ని రకాల భూముల సమస్యలను పరిష్కరిస్తారని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్టును నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలం కాజీపూర్‌లో గురువారం ఆయన ప్రారంభించారు. వికారాబాద్ జిల్లా పూడూరులో నిర్వహించిన అవగాహన సదస్సులోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ... ''రైతుకు పైసా ఖర్చు లేదు. రూ.వెయ్యి చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరమూ లేదు. పూర్తి ఉచితంగా భూసమస్యలను పరిష్కరించే విధానాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చింది. భూభారతి చట్టం ఆమోదం సందర్భంగా శాసనసభలో భారాస నాయకులు అడ్డంకులు సృష్టించారు. అయితే, ప్రతిపక్షంలోని కొందరు సభ్యులు ధరణితో తమ హక్కులు పెండింగ్‌లో పడ్డాయని సభలోనే నాకు చెప్పారు. భారతికి బదులు భరత్‌రెడ్డి అని, తొమ్మిదెకరాలకు తొమ్మిది గుంటలుగా పాసుపుస్తకంలో నమోదైందని... అధికారుల వద్దకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ఇకపై అలాంటి సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి. డబ్బే ముఖ్యమని భావించిన గత ప్రభుత్వంలా కాకుండా రైతుకు, భూమికి మధ్య ఉన్న బంధాన్ని కాపాడేలా ఈ చట్టం ఉంది' అని పేర్కొన్నారు.

**కోర్టుల్లో కేసులతో అడ్డంకులు సృష్టించారు**

''ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదురైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ధరణిని బంగాళాఖాతంలో వేశాం. గత పదేళ్లలో చేయని విధంగా ఇందిరమ్మ పాలనలో పనులు చేస్తున్నాం. దీంతో ప్రజల్లో కాంగ్రెస్‌కు మంచి మార్కులు వస్తున్నాయనే భయంతో ప్రతిపక్ష నాయకులు మాకు అడ్డం పడుతున్నారు. కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో వారికి రెండంకెల సీట్లు వచ్చాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వారికి గత లోక్‌సభ ఎన్నికల అనుభవమే ఎదురవుతుంది. ఇందిరమ్మ ప్రభుత్వం గతంలో పేదలకు భూములు ఇచ్చింది. గులాబీ నేతలు లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టారు. భూభారతితో ఆడిట్ నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకుని నిజమైన పేదలకు పంచుతాం. ఎసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న వారిలో అర్హులుంటే హక్కులు కల్పిస్తాం. భయపెట్టి ఎక్కువ భూములు రాసుకున్నారు

గత ప్రభుత్వంలో భారాస నాయకులు రెవెన్యూ అధికారులను భయపెట్టి పాసుపుస్తకాల్లో ఎక్కువ భూములు రాయించుకున్నారు. ఫలితంగా గ్రామాల్లో ఆర్ఎస్ఆర్ సమస్యలు వచ్చాయి. కొందరికి పాసుపుస్తకాల్లో తక్కువ నమోదైంది. ఇలాంటి ఉదంతాలపై సర్వే చేయించి మార్పు తీసుకొస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి, భూచట్టాల నిపుణుడు భూమి సునీల్ లాంటి ఎందరో ప్రముఖుల ఆలోచనలతో అక్షరరూపం దాల్చిన ఈ చట్టం మరో వందేళ్లపాటు వర్ధిల్లుతుంది.

**మేలో జిల్లాకు ఒక మండలంలో అమలు**

వచ్చే నెల మొదటి వారం నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లోని ఒక్కో మండలంలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తాం. ఆలోపు ప్రస్తుతం నాలుగు మండలాల్లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టుతో దాదాపు అన్ని సమస్యలను పరిష్కరిస్తారు. జిల్లా కలెక్టర్లు ప్రతి జిల్లాలోని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. గత ప్రభుత్వం రద్దు చేసిన రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణలో భాగంగా మేలో గ్రామ పరిపాలన అధికారులను నియమిస్తాం. ఆరువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి, శిక్షణ ఇస్తాం. భూముల రిజిస్ట్రేషన్ సందర్భంగా సర్వేపటం ఆన్‌లైన్ చేసే విధానాన్ని తీసుకొస్తాం'' అని మంత్రి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, పర్నికారెడ్డి, వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, భూమి సునీల్, నాయకులు సీతాదయాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తితిదే సేవల్లో సానుకూల మార్పు

తిరుపతి (తితిదే) : శ్రీవారి భక్తులకు తితిదే అందిస్తున్న సేవలపై ఏపీ శాసనసభ అంచనాల కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో, ప్రస్తుతం అందుతున్న సేవలను పోల్చితే ఎంతో సానుకూల మార్పు కనిపిస్తోందని కమిటీ ఛైర్మన్ జోగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. సేవల్లో నాణ్యత పెంచడం నిరంతర ప్రక్రియ అని గుర్తుచేశారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రశంసించారు. తిరుపతిలోని శ్రీపద్మావతి అతిథిగృహంలో గురువారం జరిగిన సమీక్షలో కమిటీ ఛైర్మన్, సభ్యులు పలు సూచనలు చేశారు. 'నవతరానికి శ్రీవారి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను బలోపేతం చేయాలి. తితిదే సేవలపై తిరుమలలో క్రమం తప్పకుండా ప్రకటనలివ్వాలి. స్వామివారి కీర్తనలు, గోవింద నామావళి రాత్రి 10 గంటల వరకూ వినిపించేలా చూడాల'ని సూచించారు. ఇటీవల తాను శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చి అస్వస్థతకు లోనైతే, అశ్విని ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించారని కమిటీ సభ్యుడు వెంకట సూర్యనారాయణరాజు హర్షం వ్యక్తంచేశారు. వసతి గదుల నిర్మాణాలపై సభ్యుల ప్రశ్నలకు ఈవో బదులిస్తూ, తిరుమలలో కాలం చెల్లిన భవనాల స్థానంలో హైకోర్టు నిబంధనలకు లోబడి కొత్తవి నిర్మిస్తున్నామని చెప్పారు.

## జేఈఈ మెయిన్ ఫలితాల వెల్లడిలో అయోమయం

హైదరాబాద్: జేఈఈ మెయిన్ ర్యాంకుల వెల్లడిలో జాతీయ పరీక్షల మండలి(ఎన్‌టీఏ) మరోసారి విఫలమైంది. గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో జేఈఈ మెయిన్ తుది విడత పేపర్ 1 ఫైనల్ కీను వెల్లడించిన ఎన్‌టీఏ.. ఆ తర్వాత గంటలోనే దాన్ని వెబ్‌సైట్ నుంచి తొలగించింది. దీంతో ఈనెల 17న ర్యాంకులు విడుదల చేస్తామని చెప్పిన ఎన్‌టీఏ విఫలమైందన్న విమర్శలు వస్తున్నాయి.

**తుది కీపై అభ్యంతరాలే కారణం?**

జనవరిలో జరిగిన జేఈఈ మెయిన్ తొలి విడత 10 షిఫ్టుల(10 ప్రశ్నపత్రాలు)లో ప్రాథమిక, తుది విడత కీ మధ్య 13 జవాబులు మారాయి. అందులో ఆరు ప్రశ్నలను విరమించుకున్నారు. ఈసారి తుది విడతలో 10 షిఫ్టుల్లో 12 జవాబులు మారాయి. అందులో ఒక ప్రశ్నను విరమించుకున్నారు. అయితే ఫైనల్ కీపై పలువురు అభ్యంతరాలు వ్యక్తంచేస్తూ ఈమెయిల్స్ పంపించారు. దీంతో ఎన్‌టీఏ తుది కీ పెట్టిన గంటలోనే తొలగించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెబ్‌సైట్‌లో ప్రకటించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు ఈనెల 23 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ జరగనుంది. అంటే జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించిన 2.50 లక్షల మంది అడ్వాన్స్‌డ్ రాసేందుకు నమోదు చేసుకోవాలి. ఐదు రోజుల సమయం ఉన్నందున ఈలోగా ర్యాంకులు ప్రకటిస్తారా? లేదా? ముందు రోజే ఇస్తారా? అన్నది వేచిచూడాలి.

## దాల్మియా సిమెంట్స్ ఆస్తులు జప్తు!

(మొదటిపేజీ తరువాయి)

సవాలు చేస్తూ దాల్మియా సిమెంట్స్ కోర్టుకెళ్లింది. సుదీర్ఘ విచారణ తర్వాత న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోవడంతో తాజాగా దాల్మియా ఆస్తులను జప్తు చేసినట్లు తెలుస్తోంది. అడ్డదారిలో సున్నపురాయి నిక్షేపాలను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టినందుకు ప్రతిఫలంగా ఆ సంస్థ జగన్‌కు చెందిన భారతి సిమెంట్స్‌లో పెట్టుబడులు పెట్టడంతోపాటు తమ వాటాలను అమ్మగా వచ్చిన డబ్బును హవాలా మార్గంలో మళ్లీ జగన్‌కు బదిలీ చేసిందనేది అభియోగం.

**ఇదీ నేపథ్యం**

ఉమ్మడి కడప జిల్లాకు చెందిన ఎ.చాముండేశ్వరి, ఆమె ముగ్గురు కుమార్తెలతో కలిసి ఏర్పాటు చేసిన జయా మినరల్స్ కడప జిల్లా మైలవరం మండలం తలమంచిపట్నం, నవాబ్‌పేట గ్రామాల్లో 407.05 హెక్టార్లలో సున్నపురాయి నిక్షేపాల నిమిత్తం ప్రాస్పెక్టింగ్ లీజు కోసం 1997లో దరఖాస్తు చేసుకుంది. సరైన వివరాలు సమర్పించలేదని, సదరు చిరునామాలో ఆ కంపెనీ లేదని 2000 సంవత్సరం వరకు ప్రభుత్వం దీన్ని పక్కనపెట్టింది. 2004లో వైఎస్ ప్రభుత్వం రావడంతో సజ్జల దివాకర్‌రెడ్డి కుటుంబం ఆ గనుల లీజుపై కన్నేసింది. 1999లో దివాకర్‌రెడ్డి స్థాపించిన ఈశ్వరి సిమెంట్స్‌ను తెరపైకి తెచ్చి, జయా మినరల్స్‌ను స్వాధీనం చేసుకుంది. జయ మినరల్స్ అడిగిన సున్నపురాయి నిక్షేపాలను ఈశ్వరి సిమెంట్స్‌కు కేటాయించాలని సజ్జల దివాకర్‌రెడ్డి గనుల శాఖ డైరెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వాస్తవానికి ఈ దరఖాస్తును కూడా పక్కనపెట్టాలి. కానీ జయ మినరల్స్‌ను ఈశ్వరి సిమెంట్స్ చేజిక్కించుకోగానే తప్పులన్నీ ఒప్పయ్యాయి. సున్నపురాయి నిక్షేపాలను తమకు కేటాయించాలన్న ఆ దస్త్రాన్ని సర్క్యులేట్ చేయాలని అప్పటి గనులశాఖ డైరెక్టర్ వి.డి.రాజగోపాల్ తమ సిబ్బందిని ఆదేశించారు. కొద్దిరోజుల్లోనే సున్నపురాయి నిక్షేపాల లీజు ఈశ్వరి సిమెంట్స్‌కు దక్కింది.

## పోలవరంలో నాణ్యతపై మూడో పక్షానికి బాధ్యతలు

(మొదటిపేజీ తరువాయి)

ఫలితాలను పరిశీలిస్తున్నారు. మరోవైపు వ్యాప్కోస్, రాష్ట్ర నాణ్యత నియంత్రణ విభాగం అధికారులు కూడా పరీక్షలు చేస్తున్నారు.

**మూడు నెలలైనా కొలిక్కి రాలేదు..**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురైన సవాళ్లను పరిష్కరించే క్రమంలో కేంద్ర జలసంఘం, ప్రాజెక్టు అథారిటీ కలిసి విదేశీ నిపుణుల బృందాన్ని నియమించాయి. వారు ప్రాజెక్టును సందర్శించి గతంలో డయాఫ్రం వాల్ ధ్వంసమయ్యేందుకు దారితీసిన కారణాలతోపాటు ఎగువ కాఫర్ డ్యాం సీపేజీ ఇతర సమస్యలపై అధ్యయనం చేశారు. వారి నివేదికలోనే పోలవరం నాణ్యత నియంత్రణ విధానాలను తప్పుపట్టారు. ఇక్కడ స్వతంత్ర ల్యాబ్ ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశారు. మూడో పక్షం తనిఖీలు జరగాలని నిర్దేశించారు. ఇప్పటికే పనులు ప్రారంభమై మూడు నెలలైనా, ఇంకా ల్యాబ్ ఏర్పాటు కొలిక్కి రాలేదు.

**రూ.కోటిన్నర ఖర్చు**

రాష్ట్ర జలవనరుల శాఖ నాణ్యత నియంత్రణ అధికారులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, అధికారులు కలిసి మూడో పక్షం ల్యాబ్ ఏర్పాటుకు వీలుగా అంచనాలు రూపొందించారు. ల్యాబ్ ఏర్పాటుకు రూ.3 కోట్లు అవుతుందని అంచనా వేసినట్లు సమాచారం. పోలవరం నిర్మాణం పూర్తయితే ఆ ల్యాబ్ వల్ల ఉపయోగం ఉండదు. అందువల్ల మూడో పక్షం తరపున తనిఖీలు చేసే సంస్థే స్వయంగా ల్యాబ్ ఏర్పాటు చేసుకుని, పరీక్షలు జరిపినందుకు మాత్రమే ధర వసూలు చేసేలా ప్రతిపాదనలు తయారు చేశారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత ల్యాబ్ వారికే చెందుతుంది. ఏడాదికి ఎన్ని, ఏయే పరీక్షలు చేయాలో ప్రతిపాదించి దాదాపు రూ.1.50 కోట్ల ఖర్చవుతుందని అంచనా వేశారు. కొటేషన్లు ఆహ్వానించారు. ప్రస్తుతం తిరుపతి ఐఐటీ, నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌లు ముందుకు వచ్చాయి. రెండు సంస్థల అర్హతలు, ధరలు పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

**కుడి సొరంగాల పరిశీలన**

పోలవరం ప్రాజెక్టులోని కుడివైపు అనుసంధాన పనుల్లో భాగంగా నిర్మిస్తున్న జంట సొరంగాల పనులను గురువారం నిపుణుల కమిటీ పరిశీలించింది. ఆ సొరంగాల్లో ఒకటి కుంగింది. అక్కడ మట్టి సరిగా లేకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తింది. ప్రస్తుతం అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడానికి వీలుగా కమిటీ పరిశీలించింది. కేంద్ర జలసంఘం సీఈ రమేష్‌బాబు, నాణ్యత నియంత్రణ విభాగం సీఈ శేషుబాబు, ఎస్ఈ తిరుమలరావు, పోలవరం సీఈ నరసింహమూర్తి, సీఈ సీడీఓ తదితరులు కమిటీలో ఉన్నారు. సొరంగం కుంగిన ప్రాంతంలో రిబ్స్‌లా ఏర్పాటు చేసి, వాటికి కాంక్రీటు నింపి.. తర్వాత లైనింగు చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు పనులు చేపట్టవచ్చని కమిటీ ఆమోదం తెలిపింది.

## రాష్ట్రపతిని సుప్రీంకోర్టు ఆదేశించజాలదు

దిల్లీ: రాష్ట్రపతి ఫలానా సమయంలోగా నిర్ణయాలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించజాలదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ స్పష్టంచేశారు. పరిశీలన నిమిత్తం గవర్నర్లు పంపిన బిల్లులపై మూడు నెలల గడువులోగా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇటీవల ఒక కేసులో చెప్పిన నేపథ్యంలో ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాజ్యసభ ఆరో బ్యాచ్ ఇంటర్న్‌ను



## సైలాని బాబా దర్గా ఉర్స్ ఉత్సవాలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్. ఏప్రిల్ 18 సమయం న్యూస్ :** ఈరోజు 125 గాజుల రామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ ఫేజ్ 2 లోని సైలాని బాబా దర్గా ఉర్స్ ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, వాహిద్, అజయ్ గుప్తా, సాయిబాబా, మసూద్, సురేష్, జునైద్ , శివ నాయక్ , ఆసిఫ్, ప్రసాద్, దర్గా కమిటీ సభ్యులు రసూల్ భాయ్, మౌలానా, శంషీర్, ఫరీద్, మామూ తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నియామకం



**కరీంనగర్ ఏప్రిల్ 17 సమయం న్యూస్ :** లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నియమాకం చేస్తూ కరీంనగర్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా తణుకు మహేష్, అసిస్టెంట్ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా కొండ్ర మౌనిక నియమితులయ్యారు. వీరు ఆర్థిక స్థోమత లేని నిందితులకు ఉచితంగా న్యాయ సహాయము అందిస్తారు, కాగా ఈ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు అభినందించారు. ఈ సందర్భంగా తనుకు మహేష్ మాట్లాడుతూ పేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. పేదలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ నియామకానికి సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## అండర్ 14 క్యాటగిరిలో రామ్ చరణ్ కు గోల్డ్ మెడల్

క్రీడా ప్రతినిధి : ఏప్రిల్ 17 (సమయం న్యూస్) : కేంద్రీయ విద్యాలయ సంఘటన్ హైదరాబాద్ రీజినల్ స్పోర్ట్స్ మీట్ బ్యాట్మెంటన్ టోర్నీలు గురువారం ముగిశాయి. అందులో భాగంగా బ్యాట్మెంటన్ అండర్ 14 విభాగంలో నేరెడ్మెట్ యాప్రాల్ లోని గరుడ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన క్రీడాకారులు రామ్ చరణ్ అండర్ 14 లో గోల్డ్ మెడల్ సాధించగా అదే అకాడమీకి చెందిన అండర్ 14 క్యాటగిరిలో మానస్వి గోల్డ్ మెడల్, సాన్వి బ్రాంజ్ మేడల్ సాధించినట్లు అకాడమీ కోచ్ నరేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ నరేందర్ మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే విజయాలు కచ్చితంగా అందుతాయని, ప్రతిభ ఒక్కటే సరిపోదని కష్టపడి పట్టుదలగా ఉంటే విజయం సాధించవచ్చు అని తెలిపారు. అనంతరం విజయం సాధించిన క్రీడాకారులను అకాడమీ నిర్వాహకులు వేణు చుక్కల, బొమ్మ గాని వెంకట్, మేనేజర్ రతీష్ లు అభినందించారు.

## సమ్మర్ క్యాంప్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**ఆదిలాబాద్ ఏప్రిల్ 17 (సమయం న్యూస్):** సమ్మర్ క్యాంప్ శిక్షణ కార్యక్రమం లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ ఛాంబర్ లో వేసవి శిక్షణ శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో వచ్చే నెల మే 1 నుండి మే 31, 2025వరకు 6 నుండి 14 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన బాలబాలికలకు, యువతకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిభిరాల ను నిర్వహించుటం జరుగుతుందన్నారు. మే 1 నుండి 31 వరకు ప్రతి రోజు ఉదయం 6.00గంటల నుండి 8.00గంటల వరకు, సాయంత్రం 5.00 గంటల నుండి 7.00గంటల వరకు ఆయా వివిధ రకాల క్రీడలలో నిర్వాహకులు శిక్షణ ఇస్తారున్నారు ఈసందర్భంగా క్రీడా సామాగ్రిని కలెక్టర్ శిక్షణ నిర్వాహకులకు అందించారు.

# పూర్తిస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి చట్టం

* **పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**
* **వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ & మ్యూటేషన్ కు భూమి పటం**
* **30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**
* **భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక**
* **భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు**
* **భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




కరీంనగర్ ఏప్రిల్ 17 సమయం న్యూస్ : భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ రైతు వేదిక, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందు కు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్ గాంధీల పై అక్రమ కేసులు ఖండిస్తున్నాం

* **జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**
* **నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



నర్సాపూర్ ఏప్రిల్ 17 (సమయం న్యూస్) : నర్సాపూర్ నియోజకవర్గ పట్టణంలో నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చార్జ్ షీట్ లో నమోదు చేయడాన్ని ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల భారతదేశ వ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఈడి పేరుతో దేశంలో ఉన్న అనేక పార్టీలను భయభ్రాంతులకు గురి చేసి బీజేపీ పార్టీ పబ్బం గడుపుకునే పరిస్థితి ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉంటే ఈ దేశం లో రాజకీయంగా మనుగడ ఉండదనే విషయం తెలిసి సోనియా గాంధీ రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని, మా నాయకుల జోలికి వస్తె వదిలే ప్రసక్తే లేదని అన్నారు.ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి ఉందని, మీరు చేసే నీచమైన పనులకు, డ్రామలకు భయపడే వాళ్ళం కాదని హెచ్చరించారు.మోడీ మతోన్మాద శక్తుల తో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని రాహుల్ గాంధీని ప్రజాస్వామ్యాన్ని రక్షించి రాజ్యాం గాన్ని కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయక పిలుపు మేరకు గ్రామాలలో, పల్లెలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకెళ్తున్నాము అన్నారు. రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, మాజీ ఎంపీపీలు లలిత నర్సింగ్, శ్రీనివాస్ గౌడ్, రస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, లలిత నర్సింగ్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చర్ల సందీప్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్, మనిదిప్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్,మోహన్ దాస్ గౌడ్, శివ్వంపేట్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మన్నే శ్రీనివాస్, మల్లేష్ యాదవ్,మహేష్, సందీప్,నగేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభను జయప్రదం చేయాలి..



రాయపోల్.ఎప్రిల్ 17.సమయం న్యూస్ : ఈనెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర నాయకులు.దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్లల ఫోరం అధ్యక్షులు సర్వు గారి యాదవ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన తిరుమలాపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందించి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా గుర్తింపు తెచ్చిన ఘనత కెసిఆర్ కి దక్కిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన 16 నెలల పాలనలో ప్రజలు రైతులు హరిగోసపడుతున్నట్లు ఆయన గుర్తు చేశారు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు నిర్బంధాలతో టీబీఆర్ఎస్ శ్రేణులను భయపడే విధంగా పాల్ప డుతుందని. బీఆర్ఎస్ పార్టీ కి ఉద్య మాలు కొత్తకాదనీ ఉద్యమాల నుంచి వచ్చిన పార్టీ అని పోరాటాలు ప్రజా ఉద్యమాల గడ్డ దుబ్బాక నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వరంగల్ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుగెత్తిపోయారని ఆ పార్టీ సొంత సర్వేలో మళ్ళీ కేసీఆర్ రావాలని తేలిపోయిందని దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆదరణ కోల్పోయిందన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా ఈనెల 27న వరంగల్ లో జరిగే బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభకు కెసిఆర్ హాజరవుతున్నాడని గ్రామ గ్రామాన గులాబీ సైనికులు దండులా బయలుదేరి సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ సత్తాను చాటిచెప్పే ప్రభుత్వాలకు విధంగా సభను జయప్రదం చేయాలని పేర్కొన్నారు

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
www.samayamdaily.net



## సంపాదకీయం

# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి..!

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళిసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది. కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడిరది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

## భద్రాచలం శ్రీరాముల తలంబ్రాల పంపిణీని

# బోధన్ డిపోలో ప్రారంభించిన డిపో మేనేజర్ విశ్వనాధ్

బోధన్ పట్టణం, 17 ఏప్రిల్, సమయం న్యూస్ : శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం తలంబ్రాలను భక్తులకు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టిసి) ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో, భద్రాచలం తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని బోధన్ ఆర్టీసీ డిపోలో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బోధన్ డిపో మేనేజర్ విశ్వనాధ్, కార్గో ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల ఇన్‌చార్జి పాల్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భక్తుల




ఆధ్యాత్మికతకు మేము సేవ చేయడం గర్వకారణం. భద్రాచలం తలంబ్రాలను ఆర్టీసీ ద్వారా భక్తులకు అందించటం విశిష్ట కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి డీఎంఈ వీకే కిషోర్, బోధన్ ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది హాజరయ్యారు. టీజీఎస్ ఆర్టిసి చేపట్టిన ఈ ఉత్సవ సేవలు భక్తుల్లో హర్షాతిరేకాన్ని కలిగిస్తున్నాయి. తలంబ్రాల పంపిణీ ద్వారా ఆర్టీసీ సంస్థ భక్తులకు మరింత చేరువవుతూ, ఆధ్యాత్మికతను ప్రోత్స హిస్తోందనీ ఇటు సంస్థ, అటు భక్తులు అభిప్రాయాలను వెల్లడించారు.

# పకడ్బందీగా ఎల్.ఆర్.ఎస్ అమలు

* రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్
* ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ చెల్లిస్తే 25 శాతం రాయితీ అమలు
* ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు దృష్టి సారించాలి
* ఎల్.ఆర్.ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్

కరీంనగర్ ఏప్రిల్ 17 సమయం న్యూస్: జిల్లాల్లో పకడ్బందీగా ఎల్.ఆర్.ఎస్ అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఎల్.ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడుతూ ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ రుసుం చెల్లిస్తే 25% రాయితీ లభిస్తుందని, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ లకు సంబంధించి భూ క్రమబద్ధికరణ మంజూరు పత్రాలు సైతం ఫీజు చెల్లిస్తే జారీ చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు ప్రత్యేక



దృష్టి సారించాలని అన్నారు. ఫీజు చెల్లించిన దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ సత్వరమే జారీ చేయాలని అన్నారు. ఎల్ ఆర్ ఎస్ చెల్లింపులు ఏప్రిల్ 30 లోపు కడితే వచ్చే 25% రాయితీ పై ప్రజలకు వివరించేలా ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ, మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

* శివంపేట్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా

శివ్వంపేట ఏప్రిల్ 17 (సమయం న్యూస్) : మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని నవపేట్ గ్రామానికి చెందిన ఐదు బాధిత కుటుంబాలకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5000/ల చొప్పున మొత్తం రూ. 25000/లు ఆర్థిక సహాయం అందించినట్టు వారు తెలిపారు.



దుర్ఘటనలో కాలు తీసివేయాల్సిన పరిస్థితి ఏర్పడిన దుగ్గూరు సత్యనారాయణను, ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన రఘుజి ప్రశాంత్ కుటుంబాన్ని, మరణించిన మాజీ సఫాయి కార్మికుడు మేకల పోచయ్య కుటుంబాన్ని, చెట్టుపై నుంచి పడి పోయి కాలు విరిగిన ఇమ్రాన్‌ను, గుండెపోటుతో మృతిచెందిన నరాల సహదేవ్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పిన నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు అక్బర్, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, మహమ్మద్ ఖాన్, వారాల గణేష్ , కళ్యాణ్, జహంగీర్, ప్రేమ్ కుమార్, షాదుల్, షబ్బీర్, మహమ్మద్, దుర్గేష్, అజ్జు, నవీన్ చారి, ప్రశాంత్, లోకేష్, నితిన్, కొమ్ము బాబు, శ్రీను, రాజేష్, అఖిల్, నవాజ్, కరీం, కాజా పాషా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్త

శివ్వంపేట ఏప్రిల్ 17 (సమయం న్యూస్) : మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని దొంతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుద్ధుల బిక్షపతి తండ్రి చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ వార్త తెలుసుకొని, ప్రముఖ సంఘసేవకులు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తన సొంత నిధుల నుంచి రూ.పది వేల రూపాలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన బుద్ధుల రాములు



అనారోగ్యంతో మృతి చెందారు. ఈ ఘటనలో కూడా పబ్బ మహేష్ గుప్త మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కోదాస్ సత్యనారాయణ, మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్, మల్లుపల్లి మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్, ఎండీ లాయక్, పిట్ల సత్యనారాయణ, కుమ్మరి కృష్ణ, గంగం నరేందర్, వంజరి, రాహుల్, చాకలి దశరథ, మేస్త్రి వెంకటేష్, కంచుగారి శ్యామ్, కోదాస్ నర్సింలు, పిట్ల నవీన్, కత్తి గిరిబాబు, షేక్ సాబీర్, కుమార్, పాలాట సురేష్, మంగలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న జిల్లా జడ్జికి వీడ్కోలు పలికిన కలెక్టర్

నిజామాబాద్, ఏప్రిల్ 17 : నిజామాబాద్ జిల్లా జడ్జిగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం సాయంత్రం జిల్లా కోర్టు భవన సముదాయంలోని ఛాంబర్ లో జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్, ఆమెకు పూల బొకేను అందించి, జ్ఞాపికను బహూకరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తావిస్తూ అభినందనలు



తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున విశేష తోడ్పాటును



అందించారని సెషన్స్ జడ్జి సునీత కుంచాల కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

epaper.samayamdaily.net
APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక



# మౌలిక వసతుల కల్పనపై, ప్రజల సమస్యలపై పరిష్కారానికై డిమాండ్

*** చేస్తూ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత.**



బోధన్ పట్టణం, 17 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలోని పాండుఫారం, ఆటోనగర్, బిల్లాల్ కాలనీల్లో మౌలిక వసతుల లేమిపై గురువారం బోధన్ తహసిల్దార్ విట్టల్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బోధన్ ఏరియా కార్యదర్శి జె.శంకర్ గౌడ్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇండ్లను అందించినా రోడ్లు, తాగునీరు, మురికినీటి కాలువలు, కరెంట్ వంటి ప్రాథమిక వసతులు ఇప్పటికీ అందలేదని" ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాల్లో 2030 సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, అధికారులు స్పందించడం లేదని తెలిపారు. 12 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, అలాగే కరెంట్ లేని ఇళ్లకు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల హామీతో మోసం చేశాయనీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన హామీతో అధికారంలోకి వచ్చిందని, సిద్ధంగా ఉన్న ఇండ్లను అర్హులైన పేదలకు తక్షణమే ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాలు 200 రోజులకు పెంచి కూలీ రెట్లు పెంచాలన్నారు. మహాలక్ష్మి పథకం, రేషన్ కార్డులు, పెన్షన్లు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏరియా కమిటీ సభ్యులు ఏషాల గంగాధర్, డి.గోపి, ప్రభాస్ దత్తు, తాహీర బేగం, కోమటి




# నిజామాబాద్ జిల్లాలో బోధన్ ఫైనాన్స్‌లపై పోలీసుల మెరుపు దాడులు వడ్డీ వ్యాపారులు పరార్

**బోధన్ పట్టణం, 17 ఏప్రిల్, సమయం న్యూస్:** బోధన్ పట్టణంలో వడ్డీ వ్యాపారులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎనిమిది ఫైనాన్స్ సంస్థలపై ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. నగదు లావాదేవీలు, అధిక వడ్డీ వసూలు, సరైన లైసెన్స్ లేకుండా నడుపుతున్న ఫైనాన్స్ కార్యాలయాలు లక్ష్యంగా తీసుకొని దాడులు నిర్వహించారు. జిల్లా సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్లలో ఈ దాడులు సంబంధిత శాఖ అధికారులచే సాగాయి. తనిఖీలకు భయపడి పలు ఫైనాన్స్ కార్యాలయాలు తాత్కాలికంగా బంద్ చేయగా, కొంతమంది వడ్డీ వ్యాపారులు పరారయ్యారు. పోలీసులు అనుమానాస్పద రికార్డులు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఫైనాన్స్ రంగంలో అక్రమాలు చేస్తూ ప్రజలను దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఇది స్థానిక ప్రజలకు హెచ్చరికగా మారింది.

# బోధన్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్
# సీఐ చందర్ రాథోడ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

బోధన్ పట్టణం, 17 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు గురువారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ నేతృత్వంలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ఆటో డ్రైవర్లు తమ సీటు పక్కన అమర్చిన అదనపు సీట్లు గుర్తించి వాటిని వెంటనే తొలగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటో యజములు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలన్నారు. ఏవైనా ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, మైనర్లు వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు. మైనర్ పిల్లలు వాహనాలు నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులే పూర్తి బాధ్యత వహించాలని చెప్పారు. బోధన్ ట్రాఫిక్ పోలీసులు, ప్రజల రక్షణ కోసం ఇటువంటి స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగిస్తామని తెలిపారు. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.






# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

**బోధన్ మండలం, పెంటకూర్దు గ్రామం, 17 ఏప్రిల్, సమయం న్యూస్ :** బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఐఏఎస్ గురువారం రోజున పెంటకుర్దు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయడాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో ముఖాముఖి మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షలకు పూర్తి సంసిద్ధతతో హాజరై, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడాలనే దృష్టితో విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించేలా మార్గనిర్దేశనం చేశారు. సబ్ కలెక్టర్ పర్యటన విద్యార్థులు, సిబ్బందిలో ఉత్సాహం నింపింది. విద్యా క్షేత్రంలో ఉత్తమ ప్రతిభ సాధించేందుకు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి 'భూ భారతి' చట్టం దోహదం

*** అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



నిజామాబాద్, ఏప్రిల్ 17 (సమయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాలతో పాటు, ఏర్గట్ల మండలం బట్టాపూర్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూ భారతి చట్టంపై, అందులోని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మే మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి నూతన చట్టంపై సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని, నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. భూ వివాదాల విషయంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచించారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 'భూధార్' కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. కాగా, భూ సమస్యలు, లోటుపాట్ల సవరణ వంటి వాటి కోసం రైతులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. అసైన్‌మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకనూ ఈ నూతన చట్టంలో ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై సలహాలు సూచనలు చేయవచ్చని అన్నారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పెగడాపల్లి గ్రామంలో రైతులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన

**బోధన్ మండలం, 17 ఏప్రిల్, సమయం న్యూస్:** బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజా రెడ్డి, బోధన్ 2 బ్రాంచ్ డీసీసీబీ మేనేజర్ లక్ష్మీ, ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన బ్యాంక్ నిర్వాహకులు మాట్లాడుతూ రైతులకు గ్రామీణ ప్రాంతాల్లో గృహ రుణాలు ₹25 లక్షల వరకు, పట్టణాల్లో ₹40 లక్షల వరకు అందించవచ్చని తెలిపారు. స్వదేశీ, విదేశీ విద్య రుణాలపై వివరాలు అందించారు. పంట రుణాలు,



వ్యవసాయ రుణాలు ఎలా పొందాలో రైతులకు వివరించారు. బ్యాంక్ డిపాజిట్లు, వడ్డీ రేటులపై సమగ్రమైన సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ రైతులకు ఆర్థిక సేవలపై అవగాహన పెరిగింది.

# డిజిపిఎస్ పరికరం సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరిస్తుంది

**: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాల్ పల్లి 17,( సమయం న్యూస్) : గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.16.78 లక్షల విలువ గల డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిపిఎస్) పరికరాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి కుసుమకుమారికి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా మరియు పారదర్శకంగా పూర్తి చేయవచ్చని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రహదారుల నిర్మాణం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయడానికి డిజిపిఎస్ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరికరం సాయంతో సర్వే ప్రక్రియ మరింత సులభతరం, ఖచ్చితంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. సిబ్బందికి ఇది మరింత సౌలభ్యాన్ని కలిగిస్తుందని ప్రాధాన్యతను గమనించి సర్వేలో వేగం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడి కుసుమ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడి పిల్లల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

జిన్నారం ఏప్రిల్ 17 (సమయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా బొల్లారం, గడ్డపోతారం మున్సిపాలిటీల పరిధిలోగల 19 అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలను సిపిడిఓ జయరాం నాయక్, ఐసిడిసి సూపర్వైజర్ మీరాబాయిలు నిర్వహించారు.దీనిలో భాగంగా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో గల లక్ష్మీపతి గూడెం అంగన్వాడి కేంద్రం లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేయడం వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకుంటారని, పిల్లలకు డ్రాయింగ్స్ ,పెయింటింగ్స్ నేర్పించడం చాలా సంతోషకర విషయం అని, రాబోయే రోజుల్లో ఉన్నత చదువులకు ఇలాంటి వాతావరణం చాలా తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ లావణ్య, అశోక్, కృష్ణ, రమేష్ ,ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్ వాహనం ఢీకొని బాలుడికి గాయాలు

గుమ్మడిదల ఏప్రిల్ 17 (సమయం న్యూస్) : ప్రమాదవశాత్తు వాటర్ ట్యాంకర్ వాహనం ఢీ కోనడంతో ఓ బాలుడికి గాయాలైన ఘటన గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరన్నగూడ గ్రామంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం బీహార్ కు చెందిన సుమారు ఆరేళ్ల బాలుడు రాత్రి 8 గంటల సమయంలో వీధిలో ఆడుకుంటుండగా, అదుపు తప్పి ఓ వాటర్ ట్యాంకర్ వాహనం ఢీ కొట్టింది. దీంతో బాలుడి కుడి కాలుకు గాయమై, తీవ్ర రక్తస్రావం అవుతుండడంతో చికిత్స కోసం బాలున్ని సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వాటర్ ట్యాంకర్ డ్రైవర్ అజాగ్రత్తగా వాహనాన్ని నడపడంతోనే ఈ ఘటన



జరిగిందని, గాయపడ్డ బాలున్ని ఆదుకునే విధంగా ట్రాక్టర్ డ్రైవర్ యజమాని చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.



## మున్సిపాలిటీ వద్దు... గ్రామపంచాయతీ ముద్దు

**జిన్నారం, ఏప్రిల్ 17 (సమయం న్యూస్):** జిన్నారంను మున్సిపాలిటీ చేయొద్దని గ్రామపంచాయతీగానే కొనసాగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల ఎదుట ధర్నా, ఆందోళన నిర్వహించారు. మున్సిపాలిటీ వద్దు గ్రామ పంచాయతీ ముద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో అరుణ రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తర్వాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి మాట్లాడుతూ జిన్నారం మండలంలోని 11 గ్రామాలను కలిపి మున్సిపల్ గా ఏర్పాటు చేయడం చాలా దారుణమన్నారు. మండలం లోని ఈ గ్రామాలన్నీ పూర్తిగా వ్యవసాయ ఆధారితమైనవి అని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే మున్సిపాలిటీని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ఏప్రిల్ 17:(సమయం న్యూస్) : రాజీవ్ రహదారి పై జరిగిన ప్రమాద బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం పెద్దపల్లి మండలం అప్పన్నపేట అందుగులపల్లి శివారులో రాజీవ్ రహదారి పై ఆర్టిసి బస్సు , లారీ ఢీ కొట్టగా, ప్రమాదంలో గాయపడిన 29 మందిని జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా, బాధితులందరికీ ఫస్ట్ ఎయిడ్ పూర్తి చేసి, అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రమాదానికి గురైన బాధితులకు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, మరో 10 పదిమంది వైద్య బృందం సకాలంలో అటెండ్ కావడంతో ఎటు వంటి ప్రాణ నష్టం జరగలేదని, ప్రమాద బాధితులకు సత్వరమే మెరుగైన చికిత్స అందించిన వైద్య బృందాన్ని అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఈ నెలాఖరులోగా 'ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నూరుశాతం పూర్తి అయ్యేలా చూడాలి

* **ఓపెన్ ప్లాట్ తో పాటు లే ఔట్ ల వెరిఫికేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**
* **కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్య కార్యదర్శి దాన కిషోర్**

హైదరాబాద్ ఏప్రిల్ 17(సమయం న్యూస్) : ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి ఈ నెల 30 లోగా వంద శాతం పురోగతి సాధించాలని రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్ జిల్లా కలెక్టర్లకు , మున్సిపల్ కమిషనర్ల కు సూచించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ , DTCP దేవేందర్ రెడ్డి తో కలిస...

* **సౌకర్యాల కల్పనపై కలెక్టర్ తో చర్చించిన అధికారులు**
* **ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించిన వైద్యారోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని డీ.ఎం.ఈ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర కుమార్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం గురువారం సందర్శించింది. డీఎంఈతో పాటు రాష్ట్ర ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ ఇతర అధికారులు ఆసుపత్రికి చేరుకుని నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి క్షేత్ర పర్యటనలో ఉన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో గూగుల్ మీట్ ద్వారా సంప్రదించి చర్చించారు. నిజామాబాద్ జీజీహెచ్ పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలు హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమీక్ష జరిపిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు డీ.ఎం.ఈ నేతృత్వంలోని బృందం జీజీహెచ్ ను సందర్శించిందని



అధికారులు వెల్లడించారు. సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గిపోవడం, మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతూ ఆయా విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నప్పటికీ పలు అత్యవసర కేసులను హైదరాబాద్ లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు పంపిస్తుండడం వంటి లోటుపాట్లను ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డీ.ఎం.ఈ ఇతర అధికారుల దృష్టికి తెచ్చారు. ఆసుపత్రిలో వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు, అత్యవసరంగా మరమ్మతు పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి ప్రభుత్వ సలహాదారు సమీక్షలో ప్రస్తావిస్తూ ప్రత్యేక చొరవ చూపారు. వీరి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికారుల బృందం గురువారం జీజీహెచ్ లో వివిధ విభాగాలను సందర్శించి క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. మరమ్మతు పనుల కోసం మంజూరైన నిధులు, వాటిని వెచ్చిస్తూ చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్ పనుల గురించి కూడా వివరాలు సేకరించారు. ఇంకనూ ఆయా విభాగాలలో ఆధునికీకరణ పనులు చేపట్టాల్సి ఉన్న వాటి గురించి, ఆసుపత్రి నిర్వహణను మరింతగా మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ తో చర్చించారు.

## జీజీహెచ్ ను సందర్శించిన డీ.ఎం.ఈ

* **సౌకర్యాల కల్పనపై కలెక్టర్ తో చర్చించిన అధికారులు**
* **ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించిన వైద్యారోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు**



నిజామాబాద్, ఏప్రిల్ 17 : ( సమయం న్యూస్) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని డీ.ఎం.ఈ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర కుమార్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం గురువారం సందర్శించింది. డీఎంఈతో పాటు రాష్ట్ర ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ ఇతర అధికారులు ఆసుపత్రికి చేరుకుని నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. ఆసు పత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి క్షేత్ర పర్యటనలో ఉన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో గూగుల్ మీట్ ద్వారా సంప్రదించి చర్చించారు. నిజామాబాద్ జీజీహెచ్ పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలు హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమీక్ష జరిపిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు డీ.ఎం.ఈ నేతృత్వంలోని బృందం జీజీహెచ్ ను సందర్శించిందని అధికారులు వెల్లడించారు.సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గిపోవడం, మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతూ ఆయా విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుCణులు ఉన్నప్పటికీ పలు అత్యవసర కేసులను హైదరాబాద్ లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు పంపిస్తుండడం వంటి లోటుపాట్లను ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డీ.ఎం.ఈ ఇతర అధికారుల దృష్టికి తెచ్చారు. ఆసుపత్రిలో వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు, అత్యవసరంగా మరమ్మతు పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి ప్రభుత్వ సలహాదారు సమీక్షలో ప్రస్తావిస్తూ ప్రత్యేక చొరవ చూపారు. వీరి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికారుల బృందం గురువారం జీజీహెచ్ లో వివిధ విభాగాలను సందర్శించి క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. మరమ్మతు పనుల కోసం మంజూరైన నిధులు, వాటిని వెచ్చిస్తూ చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్ పనుల గురించి కూడా వివరాలు సేకరించారు. ఇంకనూ ఆయా విభాగాలలో ఆధునికీకరణ పనులు చేపట్టాల్సి ఉన్న వాటి గురించి, ఆసుపత్రి నిర్వహణను మరింతగా మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ తో చర్చించారు.

## భూభారతి తో వివాదాల పరిష్కారం

* **జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**




రంగారెడ్డి ఏప్రిల్17( సమయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'భూ భారతి 2025' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం, ఫరూక్ నగర్ మున్సిపల్ కార్యాలయములో భూ భారతి చట్టం2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యతులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. మే 1వ తేదీ నుంచి గ్రామ పాలన అధికారుల నియామకంతో భూ సమస్యలు సులభతరం అవుతుందని తెలిపారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. సదస్సులో రైతులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.

## సోన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను
# సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



నిర్మల్ ఏప్రిల్ 17( సమయం న్యూస్) : గురువారం సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. పాఠశాలలోని ఖగోళ విజ్ఞాన ప్రయోగశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్రయోగశాలలో విద్యార్థులకు ఖగోళ శాస్త్రం, భౌతిక శాస్త్ర ప్రయోగాలు, మానవ శరీర ధర్మ శాస్త్రానికి సంబంధించి పరిజ్ఞానం పెంపొందించేలా వివిధ రకాల నమూనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రయోగశాలలో ఏర్పాటు చేసిన నమూనాల వల్ల ఆచరణాత్మక విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు అన్ని అంశాలు సులువుగా అర్థమవుతాయని తెలిపారు. ఈ ప్రయోగశాలను ఉపయోగించి పాఠశాలలోని విద్యార్థులందరికీ నైపుణ్యాలు పెంపొందించేలా ఆచారనాత్మక విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని ఏ ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఇటువంటి ప్రయోగశాల లేదని అన్నారు. ఇటువంటి సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల్లో పఠనాసక్తి, నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. కాగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించేలా, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రత్యేక చొరవతో సుమారు 19 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో మొదటగా జిల్లాలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ప్రయోగ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నిర్మల్ రూరల్ మండలం అనంత పేట్ కేజీబీవీ, మామడ మండలం పొన్కల్ ప్రభుత్వ పాఠశాల, తాండూరు మండలం బోసి ప్రభుత్వ పాఠశాలలో ఒక్కో పాఠశాలకు సుమారు 5 లక్షల చొప్పున వ్యయంతో ఈ ఖగోళ విజ్ఞాన ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, సెక్టోరల్ అధికారి రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి వినోద్, తహసిల్దార్ మల్లేష్, ఎంఈఓ పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ కార్యాలయం లో ఆకస్మిక తనిఖీ

గుమ్మడిదల ఏప్రిల్ 17 (సమయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సంగారెడ్డి ముఖ్య కార్య నిర్వాహణ అధికారి జానకి రెడ్డి ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. ఈ క్రమంలో పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. మండలంలో జరిగే పలు కార్యక్రమాలవివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఉమాదేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

* **వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు**
* **హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**




హనుమకొండ ఏప్రిల్ 17: హనుమకొండ: రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఫంక్షన్ హాలులో ప్రజా పాలన, ప్రగతి బాట భూభారతి చట్టం రైతులకు చుట్టం, భూభారతి చట్టంపై ప్రజలు రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డీఓ, తహసిల్దార్ దృష్టికి తీసుకురాగా నూతన చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జవాబిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేని ఎందుకయ్యానాని నియోజకవర్గ ప్రజలు, ఐనవోలు మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మామునూరు సభలో అనేక సమస్యలమయంగా ఉన్న ధరణి పోర్టల్ ను రద్దు చేస్తానని రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారంగా భూసమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందన్నారు. సమస్యల మయంగా మారిన ధరణి పోర్టల్ స్థానంలో భూ సమస్యలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం నిలుస్తుందన్నారు. భూభారతి చట్టంతో భూ కబ్జాదారులకు వణుకు పుడుతుందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 24 గంటలపాటు అందుబాటులో ఉంటున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేలు, నాయకులు ఎప్పుడు వెళ్లిన వెంటనే అపాయింట్మెంట్ లభిస్తుందన్నారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం పై పవర్ ఆఫ్ ప్రెజెంటేషన్ చేసారు. *టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

శివ్వంపేట ఏప్రిల్ 17(సమయం న్యూస్): మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా శ్రీకాంత్ అనే వ్యక్తికి రూ.55 వేలు మంజూరయ్యాయి. పీఏసీఎస్ ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి బాధితుడు నివాసానికి వెళ్లి చెక్కు అందజేశారు

# అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

* **ఇందిరమ్మ కమిటీలచే అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించాలి**
* **ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి**
* **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగాం ఏప్రిల్ 17( సమయం న్యూస్) : ప్రభుత్వ పథకాల అమల నువ్వు చేయడం లో వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. గురువారం, జిల్లాలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకం, తాగునీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ, పింఛన్లు, కుక్క కాటు నివారణ, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, గత జనవరి 26న ఎంపిక చేసిన మోడల్ గ్రామాల్లో ఈ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, అలాగే ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన 3500 ఇళ్ల కోసం అర్హత కలిగిన వారినే ఎంపిక చేయాలని, జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా వ్యవహరించాలని తేల్చి చెప్పారు. మండల స్థాయిలో, పురపాలికల్లో ఇందిరమ్మ కమిటీల/వార్డు కమిటీల ద్వారా ఈ నెల 18 నుంచి 21 వరకు ఎంపీడీవోలకు చేరే దరఖాస్తుల జాబితా ప్రకారంగా లబ్ధిదారులను గుర్తించాలని, 22వ తేదీ నుంచి గుర్తించిన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి, ప్రస్తుతం వారు ఉంటున్న ఇంటిని, పైకప్పును పరిశీలించిన తర్వాతే ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. మే 2న గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అర్హుల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మే 3 నుంచి 5 వరకు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఆ తదుపరి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మేరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మండల స్థాయిలో బ్యాంకర్ లతో సమావేశాలు నిర్వహించాలి. తెలంగాణ రాష్ట్రంలోని యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ వర్గాలకు చెందిన యువతీయువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పన కింద ఒక్కొక్కరికి రూ. 50,000 నుంచి రూ. 3 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఒక్కో యూనిట్కు గాను రాష్ట్ర ప్రభుత్వం 60 నుంచి 100 శాతం వరకు సబ్సిడీ ఇస్తుండగా, అభ్యర్థి భరించాల్సిన మిగిలిన మొత్తాన్ని కూడా బ్యాంకు నుంచి రుణంగా అందిస్తుండటం విశేషమన్నారు. యూనిట్ ల ఏర్పాటుకు రూ.50,000ల వరకు 100% సబ్సిడీ, రూ.50,001 నుంచి రూ.1,00,000 వరకు 90% సబ్సిడీతో 10% బ్యాంకు రుణం, రూ.1,00,001 నుంచి రూ.2,00,000 వరకు 80% సబ్సిడీతో 20% బ్యాంకు రుణం, రూ.2,00,001 నుంచి రూ.4,00,000 వరకు 70% సబ్సిడీతో 30% బ్యాంకు రుణం, వల్నరబుల్ గ్రూప్కు రూ.లక్ష వరకు 90% సబ్సిడీతో 10% (EMF) బ్యాంకు రుణం, మైనర్ ఇరిగేషన్ కు 100% సబ్సిడీ అందించనుందని తెలిపారు. దరఖాస్తుదారులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన, ఆయా గ్రామాల్లో ఉంటున్న శాశ్వత నివాసి అయి ఉండాలన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ.1.5 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు ఉన్నవారు మాత్రమే అర్హులన్నారు. ఒక కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కార్పొరేషన్ రాయితీ రుణం తీసుకుని ఉంటే, ఐదేళ్ల కాలం వరకు మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండదన్నారు. ఐదేళ్ల కాలపరిమితి దాటిన తర్వాత దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వ్యవసాయ రంగాలకు వయసు 21 నుంచి 60 ఏళ్ల మధ్య ఉండాలని, అలాగే వ్యవసాయేతర రంగాలకు సంబంధించిన వారు 21 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపిడిఓలు బ్యాంకర్ లతో సమావేశాలు నిర్వహించి, పథకం వివరాలను, ప్రభుత్వ నియమాలను క్షుణ్ణంగా వివరించాలని ఆదేశించారు. గ్రామాల వారీగా దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా విభజించుకోవాలన్నారు.



## విద్యార్థులకు.. మెరుగైన బోధన అందించేందుకు కృషి

* **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
* **అంతర్గాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

అంతర్గాం, ఏప్రిల్ 17(సమయం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను, పాఠశాలలో టాయిలెట్స్, కిచెన్ షెడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాఠశాలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన పద్ధతులలో విద్యా బోధన జరగాలని, పాఠ్యాంశాలు సులువుగా అర్థం చేసుకునేలా వినూత్నంగా బోధించాలని కలెక్టర్ సూచించారు., పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని టాయిలెట్స్ రెగ్యులర్ గా క్లీన్ గా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు ఉండే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నాగార్జున, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక · తెలుగు దినపత్రిక



# మేం చాలా చెత్తగా ఆడాం కదా: రహానే

తన కోసం మైదానానికి వచ్చే అభిమానులను నిరుత్సాహ పరచకూడదని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ భావిస్తాడు. తన కెప్టెన్సీ, కీపింగ్, బ్యాటింగ్‌తో అలరించేందుకు ప్రయత్నిస్తాడు. మైదానం ఆవల కూడా ఫ్యాన్స్‌ను ఉత్తేజపరచడంలో ముందుంటాడు. తాజాగా ధోనీ వ్యవహరించిన తీరు సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తోంది. అది కదా ధోనీ అంటే అనే కామెంట్లు వస్తున్నాయి. భద్రతా సిబ్బందిని ఆపి మరీ తన ఫ్యాన్‌తో సెల్ఫీ దిగడం గమనార్హం. ఆదివారం ముంబయి ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా






సీఎస్కే తలపడనుంది. దాని కోసం ధోనీ ముంబయికి వెళ్తుండగా ఎయిర్‌పోర్ట్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమాని ఒకరు కనిపించారు. ధోనీ కనిపించగానే సెల్ఫీ కావాలని ఆమె ఫోన్‌ను చూపించారు. కట్టుదిట్టమైన సెక్యూరిటీ ఉండే ధోనీ మహిళా అభిమాని ఆకాంక్షను నెరవేర్చాడు. ఆమె దగ్గరకు వెళ్లి స్వయంగా సెల్ఫీ తీసి ఇచ్చాడు. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# మళ్లీ తడబడ్డ హైదరాబాద్.. సొంతగడ్డపై సత్తాచాటిన ముంబయి

ముంబయి: ఐపీఎల్ 18 లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐదో ఓటమి చవిచూసింది. వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్‌పై ముంబయి ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (40), క్లాసెన్ (37) రాణించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో ర్యాన్ రికెల్టన్ (31), విల్ జాక్స్ (36), రోహిత్ శర్మ (26), సుర్యకుమార్ యాదవ్ (26), హార్దిక్ పాండ్య (21) రాణించారు. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో కమిన్స్ 3, ఎషాన్ మలింగ 2, హర్షల్ పటేల్ ఒక వికెట్ తీశారు. ముంబయికి ఇది వరుసగా రెండో విజయం. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్.. ముంబయి బౌలర్ల ధాటికి 162 పరుగులకే పరిమితం అయింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (40; 28 బంతుల్లో 7 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (37; 28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలు) మాత్రమే రాణించారు. ట్రావిస్ హెడ్ (28; 29 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డాడు. ఇషాన్ కిషన్ (2) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగాడు. నితీశ్ కుమార్ రెడ్డి (19) పరుగులు చేశాడు. చివర్లో అనికేత్ వర్మ (18*; 8 బంతుల్లో 2 సిక్సలు) మెరుపులు మెరిపించాడు. ముంబయి బౌలర్లలో విల్ జాక్స్ 2, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇన్నింగ్స్ తొలి బంతికే జీవదానం అందుకున్న ఓపెనర్ అభిషేక్ దూకుడుగా ఆడాడు. నిలకడగా బౌండరీలు బాదాడు. దీపక్ చాహర్ వేసిన ఐదో ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లు కొట్టాడు. ఈ క్రమంలో ఏడు ఓవర్లకు హైదరాబాద్ 53/0తో మెరుగైన స్థితిలో నిలిచింది. కానీ, హార్దిక్ పాండ్య బంతి అందుకున్నప్పటి నుంచి సన్‌రైజర్స్ పరుగుల వేగం నెమ్మదించింది. హార్దిక్.. ఇన్నింగ్స్ ఎనిమిదో ఓవర్‌లో అభిషేక్‌ను వెనక్కి పంపాడు. ఆ వెంటనే విల్ జాక్స్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్ స్టంపౌటయ్యాడు. ట్రావిస్ హెడ్ క్రీజులో ఉన్నా



బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. హెడ్‌ను జాక్స్ ఔట్ చేశాడు. నితీశ్ కూడా దూకుడుగా ఆడలేకపోయాడు. దీంతో 1116 ఓవర్ల మధ్య 37 పరుగులే వచ్చాయి. 17వ ఓవర్‌లో నితీశ్‌ను బౌల్ట్ పెవిలియన్‌కు పంపాడు. దీపక్ చాహర్ వేసిన 18 ఓవర్‌లో క్లాసెన్ వరుసగా 6, 4, 4, 6 బాదేయడంతో స్కోరు బోర్డులో కదలిక వచ్చింది. దూకుడు మీదున్న క్లాసెన్‌ను బుమ్రా క్లీన్‌బౌల్డ్ చేశాడు. హార్దిక్ వేసిన చివరి ఓవర్‌లో అనికేత్ రెండు సిక్సలు, కమిన్స్ (8*) ఒక సిక్స్ బాదడంతో స్కోరు 160 దాటింది.



## ప్రియాంకా చోప్రాకు నమ్రత థాంక్స్ : నిక్ జొనాస్‌తో ఫొటో వైరల్

మహేశ్‌బాబు కుటుంబం ఇటీవల ఇటలీ వెళ్లిన సంగతి తెలిసిందే. తమ టూర్ విశేషాలను మహేశ్ సతీమణి నమ్రత శిరోద్కర్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. రోమ్‌లో 'ది లాస్ట్ ఫైవ్ ఇయర్స్' షోను తమకోసం ప్రత్యేకంగా ప్రదర్శించినందుకుగానూ ప్రియాంకా చోప్రాకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రియాంక భర్త నిక్ జొనాస్ పెర్ఫామ్ చేసిన షో అది. నిక్ నటన అద్భుతమని నమ్రత కొనియాడారు. జామీ పాత్ర తనను కదలించిందన్నారు. భావోద్వేగభరితమైన అలాంటి ప్రదర్శనలు అరుదని పేర్కొన్నారు. నిక్‌తో కలిసి దిగిన ఫొటోను షేర్ చేయగా.. అది వైరల్‌గా మారింది. ఆ ఫొటోలో మహేశ్ కుమారుడు గౌతమ్, కుమార్తె సితార ఉన్నారు.

## మోహన్‌లాల్‌కు చెలగాటం.. అజయ్ మూవీకి ప్రాణ సంకటం..




హైదరాబాద్: మోహన్‌లాల్ కథానాయకుడిగా జీతూ జోసెఫ్ దర్శకత్వంలో వచ్చిన 'దృశ్యం' చిత్రాలు ఘన విజయాలను నమోదు చేశాయి. వాటిని వివిధ భాషల్లో రీమేక్ చేయగా అక్కడి ప్రేక్షకులు కూడా ఆదరించారు. ముఖ్యంగా హిందీలో అజయ్ దేవ్‌గణ్, తెలుగులో వెంకటేశ్, తమిళంలో కమల్‌హాసన్ కీలక పాత్రల్లో రీమేక్ అయిన 'దృశ్యం' చిత్రాలకు విశేష ఆదరణ లభించింది. ఇటీవల 'దృశ్యం 3'ని చేయబోతున్నట్లు మోహన్‌లాల్ ప్రకటించారు. మలయాళంలో రూపొందనున్న ఈ మూవీకి సంబంధించి చిత్ర బృందం ఓ కీలక నిర్ణయం తీసుకుందట. ఆ నిర్ణయం అజయ్ దేవ్‌గణ్ మూవీపై ప్రభావం పడే అవకాశం ఉందని చిత్ర వర్గాలు అంటున్నాయి. మోహన్‌లాల్‌జీతూ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందబోయే మూవీ మలయాళంలో పాటు, హిందీలోనూ ఏకకాలంలో విడుదల చేయాలని చిత్ర బృందం భావిస్తోంది. 'దృశ్యం' చిత్రాలకు ఉన్న ఆదరణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాక్

# సినిమా

## ఐయామ్ సారీ



రాజారాణి సినిమాతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసిన నజ్రియా.. అంటే సుందరానికి మూవీతో ఫ్యాన్స్‌ను మరోసారి ఆకట్టుకుంది. నేరం, ఓం శాంతి ఒషానా, బెంగళూరు డేస్, కూడె, కుంబలంగి నైట్స్, కూడె వంటి పలు చిత్రాలతో తమిళ, మలయాళ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా స్టేటస్ అందుకుంది. గతేడాది చివర్లో 'సూక్ష్మదర్శిని' మలయాళ చిత్రంతో హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా షూటింగ్ పూర్తయిన నాటినుంచి ఆమె సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉంది. దీంతో రకరకాల కామెంట్స్ మొదల

సక్సెస్ మీట్‌లు.. ఇలా దేనికీ నేను అటెండ్ కాలేదు. చాలావాటిని మిస్ అయ్యాను. నా ఫ్రెండ్స్ ఫోన్లు కూడా ఎత్తలేదు. వారి మెసేజ్‌లకు స్పందించలేదు. నా వల్ల ఎవరైనా బాధపడుంటే.. దయచేసి క్షమించండి. అలాగే పనికోసం నన్ను సంప్రదించాలనుకున్న నా సహనటులు కూడా నన్ను మన్నించాలని వేడుకుంటున్నాను. అందరికీ కనిపించకుండా పోయి ఇబ్బందిపెట్టినందుకు సారీ.. ఇకపోతే ఉత్తమ నటిగా కేరళ ఫిలిం క్రిటిక్స్ అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉంది. నా ప్రతిభను గుర్తించినందుకు

## ఓటీటీలోకి వరలక్ష్మి శరత్ కుమార్ 'శివంగి'..

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ అలరిస్తుంటారు నటి వరలక్ష్మి శరత్ కుమార్. ఆమె నటించిన తాజా చిత్రం 'శివంగి'. పవర్‌ఫుల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకుంది. ఇప్పుడీ చిత్రం ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. నేటినుంచి తెలుగు వెర్షన్ అందుబాటులోకి రాగా.. రేపటినుంచి తమిళ వెర్షన్ స్ట్రీమింగ్ కానుంది. ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు దేవరాజ్ భరణి దర్శకత్వం వహించారు. వీరిద్దరి నటన, స్క్రీన్‌ప్లే సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. చిత్రమంతా సింగిల్ లోకేషన్స్‌లో రూపొందించడం విశేషం.

# అదో వింత

'ఓదెల 2'లో శివ శక్తిగా నటించి అందరి ప్రశంసలు అందుకుంటున్న నటి తమన్నా. అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఇవాళ థియేటర్లలో సందడి చేస్తోంది. తాజాగా మిల్కీ బ్యూటీ పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం తను పాల్గొన్న ప్రమోషన్స్ వీడియోలు, ఫొటోలు, దేవాలయాల్ని సందర్శించిన పిక్స్‌షేర్‌చేసింది. ఈ పోస్టుకు 'ఈ బ్యూటిఫుల్ రైడ్‌కు ఎప్పటికీ కృతజ్ఞతురాలిని' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. మరోవైపు ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా 'మిల్కీ బ్యూటీ' ట్యాగ్‌పై మరోసారి రియాక్ట్ అయ్యింది. 'నేనెప్పుడూ ఒకే టైప్‌క్యారెక్టర్లకు పరిమితం కావాలని అనుకోవడం లేదు. అందంగా ఉన్నాను కాబట్టి నాకు చాన్సులు వస్తున్నాయని చెప్పడం నాకు నచ్చదు. అలా చెబితే వింతగా ఉంటుంది. మేము సినీ రంగంలో ఉంటున్నం. ఈ ఇండస్ట్రీలో ఉన్నవాళ్లకు అందం మీద శ్రద్ధ ఉండాలి.. కానీ, స్టోరీని ఎంచుకునేటప్పుడు పాత్ర గ్లామరస్‌గా ఉందా, లేదా అనేదానితో పాటు ఎన్నో విషయాలు చూసి ఎంపిక చేసుకుంటాం. 'మిల్కీ బ్యూటీ' ట్యాగ్ నాకు ఫ్యాన్స్ ఇచ్చారు. క్రమంగా అది వాడుకలోకి వచ్చింది. మీడియా దాన్ని మరింత ప్రచారం చేసింది. ఈ ట్యాగ్ నా మూవీల సెలక్షన్‌పై ఎఫెక్ట్ చూపలేదు' అని పేర్కొంది.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.